
ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీల్లో ముగ్గులు వేస్తున్న మహిళలు


కార్పొరేటర్లు నర్సింహారెడ్డి, అరుణాసురేందర్‌యాదవ్, ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ప్రతినిధులతో కలిసి ముగ్గులను పరిశీలిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్


విజేతలతో ఎంపీ ఈటల, చిత్రంలో కొప్పుల నర్సింహారెడ్డి, ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, సామ రంగారెడ్డి, చింతల అరుణ తదితరులు


ముగ్గులను పరిశీలించి మార్కులు వేస్తున్న జడ్జిలు డాక్టర్ ఎస్.సరస్వతి, మద్ది సంధ్యారెడ్డి, చిత్రంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల లత

పుడమి పులకించేలా..

ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలకు విశేష స్పందన ● ముగ్గులు వేసేందుకు పోటీపడ్డ మహిళలు

మన్సూరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): బతకడమే కాదు.. ఎలా బతకాలో నేర్పేదే భారతదేశ సంస్కృతి అని, జీవంతో పాటు జీవితమున్నవే మన పండుగలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు.. గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్‌వారి పెర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా(ట్రెండ్ మహిళల ఇన్నర్‌వేర్) సమర్పణలో ఆదివారం మన్సూరాబాద్ డివిజన్ కాస్మోపాలిటన్‌కాలనీలోని కమ్యూనిటీహాల్ మైదానం లో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా ఎంపీ ఈటల, బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, జీహెచ్ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి, చింతల అరుణాసురేందర్‌యాదవ్, ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరయ్యారు. ఎంపీ ఈటల మాట్లాడుతూ సంక్రాంతి ఔన్నత్యాన్ని ప్రజలకు చేరవేసేలా ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో స్పాన్సర్ సంతూర్, కోస్పాన్సర్స్ క్రాఫ్ట్ వారి పర్‌ఫెక్ట్, సెల్సియా వారి సహకారంతో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.


ధరూరి మాధురికి ప్రథమ బహుమతి అందజేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్


గంట నాగలక్ష్మికి ద్వితీయ బహుమతి అందజేస్తున్న బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి

ముగ్గుల పోటీలు ఇలా..

ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీకల్లో మొత్తం 98మంది మహిళలు పాల్గొన్నారు. ఉదయం 10గంటలకు కాస్మోపాలిటన్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, విశిష్ట అతిథులు మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల లత చేతుల మీదుగా ప్రారంభమైన ఈ పోటీలు రెండు గంటల పాటు నిర్వహించడం జరిగింది. పోటీల అనంతరం నాగోల్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.సరస్వతి, నల్లమల్లారెడ్డి స్కూల్ ప్రిన్సిపాల్ మద్ది సంధ్యారెడ్డి జడ్జీలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ముఖ్యఅతిథులు పోటీల్లో పాల్గొన్న మహిళలతో కలిసి రంగవల్లులను తిలకించారు.

విజేతలు వీరే..

ఎల్బీనగర్ జోన్ వ్యాప్తంగా ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహించిన సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొన్న 98 మంది పోటీ దారుల్లో ప్రథమ బహుమతి మన్సూరాబాద్ హిమపురికాలనీకి చెందిన ధరూరి మాధురి, ద్వితీయ బహుమతి చైతన్యపురి డివిజన్ న్యూమారుతీనగర్‌కు చెందిన గంట నాగలక్ష్మి, తృతీయ బహుమతి మన్సూరాబాద్ శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన ముక్కంల లక్ష్మీలు కైవసం చేసుకున్నారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.6వేలు, ద్వితీయ బహుమతిగా రూ.4వేలు, తృతీయ బహుమతిగా రూ.3వేలను ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, టీపీసీ ప్రచార కమిటీ కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, చింతల అరుణాసురేందర్‌యాదవ్‌లు అందజేశారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన వనస్థలిపురం సచివాలయనగర్‌కు చెందిన జి.వరలక్ష్మి, మన్సూరాబాద్ కాస్మోపాలిటన్ కాలనీకి చెందిన ఆర్.పద్మ, శ్రీరామ్‌నగర్‌కు చెందిన ఎ.శాలినికి విక్టరీ వాల్యూ మార్ట్ ఫ్రాంచైసీ స్థానిక గ్లోబల్ ట్రేడర్స్ ప్రత్యేక బహుమతులు, అదేవిధంగా ప్రధాన స్పాన్సర్ సంతూర్, కోస్పాన్సర్లు డిగ్‌సెల్, పర్‌ఫెక్ట్ వారి లోగోలు వేసిన బ్రాండ్ పార్టనర్ వారి బహుమతులు అందజేశారు. అనంతరం కన్సోలేషన్ బహుమతులతో పాటు పాల్గొన్న మహిళలందరికి ప్రోత్సాహక బహుమతులను కార్పొరేటర్ నర్సింహారెడ్డి స్పాన్సర్ చేశారు. విక్టరీ వాల్యూ మార్ట్ ఫ్రాంచైసీ స్థానిక గ్లోబల్ ట్రేడర్స్ ప్రత్యేక బహుమతులను స్పాన్సర్ చేశారు. కార్యక్రమంలో చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి, కాస్మోపాలిటన్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రుద్ర లక్ష్మీ నర్సింహ, కార్యదర్శి శ్రీకాంత్, ఆంధ్రజ్యోతి స్టాఫర్ చింత శ్రీనివాస్, ఎల్బీనగర్ జోన్ ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్ ఆత్రేయ, రిపోర్టర్లు మర్రి భుజంగరెడ్డి, మోతె రవీందర్ రెడ్డి, మహేష్, రాసాల జంగయ్య, నారం హన్స్‌రాజ్, భక్త వత్సల్, వెంకటేష్‌యాదవ్, జక్కు వెంకట్‌రెడ్డి, చక్రదర్, చంద్రశేఖర్‌గౌడ్, ఏబీఎన్ ప్రతినిధి అమ్రాబాద్ సాయి, జోన్ యాడ్స్ ఇన్‌చార్జి చేగని రాజుగౌడ్, సర్క్యులేషన్ ఏసీఎం వేణుగోపాల్‌రెడ్డి, సీఓ పి.శ్రీనివాసరావు, ఎస్ఆర్ ఎస్.రమేష్, ఫొటోగ్రాఫర్ పాదం నర్సింగ్, బోడ వెంకటరమణ గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ నాయకుడు పోచబోయిన జగదీశ్‌యాదవ్, విశ్వధారిణి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, చైర్మన్ మామిడి అనిత, బీజేపీ లింగోజీగూడ మహిళా అధ్యక్షురాలు లక్కిరెడ్డి ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



ముక్కంల లక్ష్మికి తృతీయ బహుమతి అందజేస్తున్న కార్పొరేటర్ అరుణ, చిత్రంలో కార్పొరేటర్ నర్సింహారెడ్డి


బహుమతులు అందజేస్తున్న మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల లతానర్సింహారెడ్డి


ప్రథమ బహుమతి పొందిన రంగవల్లి


ద్వితీయ బహుమతి పొందిన రంగవల్లి


తృతీయ బహుమతి పొందిన రంగవల్లి


ప్రత్యేక బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి


బహుమతులు అందజేస్తున్న కాస్మోపాలిటన్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రుద్రలక్ష్మీనర్సింహ


ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి సమస్యలు వివరిస్తున్న టీచర్స్‌కాలనీ ఫేజ్-2 సంక్షేమ సంఘం సభ్యులు

కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తా

● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ టీచర్స్‌కాలనీ ఫేజ్-2 సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొత్ర శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు ఎమ్మెల్యేను కోరారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కొత్ర శివ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, విజయ్‌కుమార్, ఆనంద్‌రెడ్డి, రామారావు పాల్గొన్నారు.

బస్తీ సమస్యల పరిష్కారానికి చర్యలు : పవన్‌కుమార్

కొత్తపేట, జనవరి 5(ఆంధ్రజ్యోతి): భరత్‌నగర్ -1 బస్తీ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ పవన్‌కుమార్ తెలిపారు. బస్తీ అధ్యక్షుడు మామిడి రాంచందర్ ఆదివారం బస్తీ ప్రతినిధులతో కలిసి మోహన్‌నగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో పవన్‌కుమార్‌కు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ భరత్ నగర్ -1లో రోడ్ నెం.7,6లలో పాత డ్రైనేజీ పైప్‌లైన్‌తో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. కార్యక్రమంలో బస్తీ కార్యదర్శి వెంకటేష్, ప్రతినిధులు ప్రవీణ్, మల్లేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి : లచ్చిరెడ్డి

వనస్థలిపురం, జనవరి 5(ఆంధ్ర జ్యోతి): కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ బృందావన్ కాలనీలో ఆదివారం కార్పొరేటర్ కాలనీవాసులతో కలిసి పాదయాత్ర నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులకు కావాల్సిన వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయిస్తానని కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శశికాంత్, ప్రధాన కార్యదర్శి జగన్‌మోహన్‌చారి, కోశాధికారి వేణు, ప్రభాకర్, రాఘవేందర్, రమణ, సందీప్, వెంకట్ పాల్గొన్నారు.

పర్యావరణానికి హానికరమైన ప్లాస్టిక్‌ను రూపుమాపాలి

వనస్థలిపురం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): కాలుష్యం విపరీతంగా పెరిగిపోవడం మూలంగానే ప్రాణాంతక వ్యాధులు తెచ్చే కొత్త వైరస్‌లు పుట్టుకొస్తున్నాయని వనస్థలిపురం సబ్ ఇన్‌స్పెక్టర్ రవినాయక్ అన్నారు. ఆదివారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్‌లోని త్రినేత్ర ఆంజనేయస్వామి ఆలయం నుంచి శబరి మలై యాత్రకు వెళ్తున్న అయ్యప్పలకు జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత బట్ట సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు నాగరాజు, దాస్, సురేష్, ధన్‌పాల్, రాకేష్, సాయి, ఉపేందర్, దిలీప్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరాలయంలో తిరుప్పావై ప్రవచనాలు

సైదాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ధనుర్మాసం సందర్భంగా ఆళ్వార్ దివ్య ప్రబంధ టీటీడీ ప్రాజెక్టులో భాగంగా సైదాబాద్ పూసలబస్తీలోని వేంకటేశ్వరాలయంలో ఆదివారం కొమాండూరి శ్రీధరాచార్యులు తిరుప్పావై ప్రవచనాలు చేశారు. అహంకార మమకారాలను వదులుకుంటే భగవత్ అనుగ్రహం కలుగుతుందని, గోదా అమ్మవారు తిరుప్పావై ద్వారా తెలుపుతుందని వారు వివరించారు.

ఒక్కో డివిజన్‌లో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి

● బడంగ్‌పేట్ మేయర్ పారిజాతారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని ఒక్కో డివిజన్‌ను దశలవారీగా, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని, ఇందులో భాగంగా నాదర్‌గుల్ 19వ డివిజన్‌లో దాదాపు రూ.5కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగర్‌లో కాలనీవాసులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పారిజాతారెడ్డి మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రామోజీ అమితాశ్రీశైలంచారి, నాయకులు మనోహర్, గిరి ముదిరాజ్, భాను, కాలనీ ప్రతినిధులు కృష్ణంరాజు, వెంకట్‌రావు, శశిధర్‌రావు, జగదీశ్‌చారి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ పారిజాతారెడ్డి

అల్మాస్‌గూడలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం


అల్మాస్‌గూడ 25వ డివిజన్‌లోని ఆర్‌వీఆర్ కాలనీలో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం కార్పొరేటర్ ముత్యాల లలితా కృష్ణతో కలిసి మేయర్ పారిజాతానర్సింహారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మునిసిపల్ డీఈఈ జ్యోతీరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పర్వతి రవికాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, తిరుమల్ పాల్గొన్నారు.

మెగా డ్రీమ్‌సిటీ కాలనీలో..

బాలాపూర్ 18వ డివిజన్‌లోని మెగా డ్రీమ్‌సిటీకాలనీలో చేపట్టనున్న కృష్ణాతాగునీటి పైపులైన్ పనులకు ఆదివారం కార్పొరేటర్ బండారి మనోహర్‌తో కలిసి మేయర్ పారిజాతారెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బడంగ్‌పేట్ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి : లక్ష్మీనారాయణ

సైదాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): సేవాభావం కలిగిన ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం చంపాపేటలోని సామ సరస్వతీ గార్డెన్స్‌లో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన జిల్లా అధ్యక్షుడు గందె సురేష్, ప్రధాన కార్యదర్శి బిల్లకంటి కిరణ్‌కుమార్, కోశాధికారి బద్రీనాద్, ఆర్యవైశ్య సేవాదళ్ అధ్యక్షుడు బచ్చు మహేష్‌గుప్తా, రాజకీయ కమిటీ చైర్మన్ గడ్డం నంద కిషోర్, విద్యాకమిటీ చైర్మన్ నాగబండి నాగేష్ గుప్తాలతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సభకు ముఖ్యఅతిథులుగా హాజరైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిలు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశంగుప్తా, ఆర్గనైజింగ్ కార్యదర్శి రేణిగుంట్ల గణేష్‌గుప్తా, అగిరి వెంకటేష్, గణేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.


రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న అమరవాది లక్ష్మీనారాయణ

సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

వనస్థలిపురం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అడిషనల్ సివిల్ జడ్జి నిష్క పాత్రుడు అన్నారు. వనస్థలిపురం డివిజన్ వాసవీ నిలయంలో మాభూమి సాహితీ సాంస్కృతిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐపీఎస్ శిరీష రాఘవేంద్రతో కలిసి అడిషనల్ జడ్జి నిష్క పాత్రుడు హాజరై మాట్లాడారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో సావిత్రి బాయి పూలే ట్రస్ట్ చైర్‌పర్సన్ గూడూరు సీతామహాలక్ష్మి, మాభూమి మహిళా సభ్యులు శరణ్య, అలివేలు మంగ, వనజ, సుమన్, భవాని, చంద్రకళ, సౌజన్య పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో కురుమలు సత్తా చాటాలి

● కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యెగ్గె మల్లేశం పిలుపు

సరూర్‌నగర్, జనవరి 5(ఆంధ్రజ్యోతి):త్వరలో జరుగనున్న పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మునిసిపల్ ఎన్నికల్లో కురుమలు అత్యధిక స్థానాల్లో పోటీచేసి సత్తాచాటాలని కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం పిలుపునిచ్చారు. కురుమలు రాజకీయంగా ఎదిగినప్పుడే తమ హక్కులు సాధించుకోగలుగుతారని ఆయన అన్నారు. కురుమ సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆదివారం జిల్లెలగూడలోని కనకదుర్గ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సిద్దాల దశరథతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లేషం మాట్లాడుతూ కురుమలు అన్ని వర్గాలతో స్నేహపూరితంగా మెలుగుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరి సహకారంతో పోటీ చేసి గెలుపొందాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ, కురుమ సంఘం హాస్టల్ సెల్ చైర్మన్ కొలుకుల నర్సింహ, గొర్రె కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు కిష్టగోని సదానందం, కురుమ సంఘం నాయకులు సిద్దాల బాలప్ప, శ్రీశైలం, సంఘం మీర్‌పేట్ శాఖ అధ్యక్షుడు దేవరింటి వెంకటేశ్, అచ్చిని యాదగిరి, సిద్దాల జగదీశ్, మేకల ప్రశాంత్, పద్మశ్రీ, రేణుక పాల్గొన్నారు.


కురుమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న యెగ్గె మల్లేశం, సిద్దాల దశరథ తదితరులు


ఆలయంలో పూజలు చేస్తున్న బండిసంజయ్ తదితరులు

అయ్యప్ప ఆలయంలో మంత్రి బండి సంజయ్ పూజలు

చంపాపేట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్ డిఫెన్స్ కాలనీలోని శ్రీ హరిహర క్షేత్ర అయ్యప్పస్వామి ఆలయాన్ని ఆదివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో నిత్య పూజలందుకుంటున్న అయ్యప్పస్వామికి మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. మంత్రికి అర్చకులు ఆశీర్వచనాలు అందించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

విద్యార్థి దశలోనే సామాజిక విలువలు నేర్పాలి

ఎల్‌బీనగర్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): సముద్రం ఉప్పొంగి ఎగిసిపడే కెరటాలే నాకు ఆదర్శమన్న అబ్దుల్ కలాం స్ఫూర్తితో ముందుకు సాగాలని లీడ్‌ఇండియా అధినేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. సరూర్‌నగర్ బీసీ వెల్ఫేర్ (బాలికలు) హాస్టల్ విద్యార్థులకు లీడ్ ఇండియా ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప కడలి కెరటం కిందపడ్డ మళ్లీ ఉవ్వెత్తుకు ఎగిరినట్లు విద్యార్థులు సైతం పరీక్షల్లో వెనబడ్డామని నిరాశ చెందకుండా మళ్లీ ప్రయత్నించి ఉన్నత తీరాలకు చేరాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్స్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని లీడ్ ఇండియా ప్రోగ్రాం నిర్వాహకులు తెలిపారు.

ద్విసహస్ర సువాసినీ పూజ వాయిదా

ఎల్‌బీనగర్ : కుర్తాళ సిద్ధేశ్వరి పీఠాధిపతులు జగద్గురువులు సిద్ధేశ్వరానంద భారతిస్వామి వారి దివ్య సమక్షంలో తిరుపతి శ్రీశక్తి పీఠాధీశ్వరి మాతాజీ రమ్యానంద భారతి స్వామి వారి ఆధ్వర్యంలో జనవరి 6 సోమవారం జగరాల్సిన ద్విసహస్ర సువాసినీ పూజ వాయిదా వేసినట్లు కుర్తాళపీఠ తెలంగాణ కార్యదర్శి మునిపల్లె శ్రీనివాస్ తెలిపారు. పూజ్య జగద్గురుస్వామి వారి ఆరోగ్య కారణాల దృష్ట్యా వైద్యుల సూజనల మేరకు సువాసినీ పూజ వాయిదా వేయడం జరిగిందన్నారు. స్వామి వారి విశ్రాంతి తదనంతరం తదుపరి కార్యక్రమం వివరాలు తెలియజేస్తామని ఆయన చెప్పారు. వివరాలకు మొబైల్ నెంబర్ 7997990023లో సంప్రదించాలని ఆయన సూచించారు.

'మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'

హయత్‌నగర్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మున్సిపాలిటీ వర్క్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం తుర్కయంజాల్ చౌరస్తాలో కార్మికులతో కలిసి దీక్ష చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ నాయకుడు మండల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జగదీష్ మాట్లాడుతూ ఎంతో కాలంగా ఔట్ సోర్సింగ్‌లో పని చేస్తున్న సిబ్బందిని ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దాసు, వెంకటేష్, భాగ్యమ్మ, మంకమ్మ పాల్గొన్నారు.

శాలివాహన వాకర్స్ క్లబ్ అధ్యక్షుడిగా రామాచారి

చాదర్‌ఘాట్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): శాలివాహన వాకర్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా రిటైర్డ్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ పర్వతం రామాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం శాలివాహననగర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు రామాచారి, కార్యదర్శి పైడిపల్లి కమలాకర్, కోశాధికారి కె.యాదయ్య యాదవ్‌లచే మూసారాంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి, వాకర్స్ క్లబ్ డిస్ట్రిక్ 301 గవర్నర్ లింగ ప్రకాష్‌ల సమక్షంలో లయన్స్ క్లబ్ మాజీ డిస్ట్రిక్ గవర్నర్ గోవింద్ రాజ్ ప్రమాణ స్వీకారం చేయించారు. 2026 సంవత్సరానికి ఎన్నికైన డిస్ట్రిక్ గవర్నర్ బి.గంగాధర్‌రెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు గంగుల వెంకటేశ్వర్‌రెడ్డి, పి.శ్రీనివాసాచారి, రీజినల్ కౌన్సిలర్ తాళ్లపల్లి చక్రపాణి, మాజీ రీజినల్ కౌన్సిలర్లు వి.ప్రవీణ్‌రెడ్డి, జి.సత్యానారాయణయాదవ్, మాజీ అధ్యక్షుడు కె.నర్సింహారెడ్డి పాల్గొన్నారు.